ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 218 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 15 నవంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్



## నాంపల్లి కోర్టులో భుజంగరావు లొంగుబాటు

హైదరాబాద్, నవంబర్ 14 (ప్రభాత ఉదయం): ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఇంటెలిజెన్స్ మాజీ అదనపు ఎస్పీ భుజంగరావు గురువారం నాంపల్లి కోర్టులో లొంగిపోయారు. మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని కోరుతూ భుజంగరావు దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం న్యాయస్థానం కొట్టివేసింది. గురువారం సాయంత్రం 4 గంటల్లోపు కోర్టులో హాజరు కావాలని ఆదేశించింది. గతంలో అనారోగ్య కారణాలతో భుజంగరావు మధ్యంతర బెయిల్ పొందారు. గురువారం దీని గడువు ముగిసింది. ఈ నేపథ్యంలో ఆయన నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు.

# రూ.5వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

**గత పదేళ్లలో 5వేల పాఠశాలలు మూతపడ్డాయి**

**విద్యాశాఖకు బడ్జెట్‌లో 7 శాతానికి పైగా నిధులు**

**రాష్ట్రం ఏర్పడ్డాక తొలిసారి బాలల దినోత్సవం**

**హాస్టళ్లలో ఫుడ్‌పాయిజనింగ్ జరిగితే చర్యలు**

**ఎల్బీ స్టేడియంలో బాలల దినోత్సవంలో సీఎం రేవంత్**





హైదరాబాద్, నవంబర్ 14 (ప్రభాత ఉదయం): రూ.5వేల కోట్లతో రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇటీవలే హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామన్నారు. రాష్ట్రంలో గత పదేళ్లలో 5వేల పాఠశాలలు మూతపడ్డాయి. బడ్జెట్‌లో 7 శాతానికి పైగా నిధులు విద్యాశాఖకు కేటాయించాం. ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలని పదోన్నతులు ఇచ్చాం, బదిలీలు చేశాం. 11,062 టీచర్ పోస్టులు భర్తీ చేశాం. టీచర్ పోస్టుల భర్తీ ద్వారా విద్యపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని నిరూపించామని సీఎం తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థుల కలలను నిజం చేయడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం ప్రసంగించారు. 'రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి బాలల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ భారత తొలి ప్రధానే కాదు.. దేశాన్ని ప్రపంచం ముందు గొప్పగా చూపించిన నేత అని,. నవీన భారత రూపశిల్పి నెహ్రూ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వర్సిటీలకు ఉపకులపతులను నియమించాం. విద్యా వ్యవస్థను బాగు చేసేందుకు విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశాం. ప్రభుత్వ టీచర్లకు ఉన్న అర్హత ప్రైవేటు ఉపాధ్యాయులకు లేదు. అయినా పిల్లలను ప్రభుత్వ బడులకు పంపించడానికి ఇష్టపడట్లేదు. ప్రభుత్వ బడుల ప్రతిష్ట పెంచే బాధ్యత టీచర్లదే. ప్రజాప్రతినిధులు

..మిగతా 2లో



## చట్టసభలకు పోటీచేసే వయసు తగ్గించాలి

**21 ఏళ్లకే పోటీ చేసే విధంగా చట్టసవరణ జరగాలి**

**విద్యార్థుల మాక్ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, నవంబర్ 14 (ప్రభాత ఉదయం): ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థుల వయోపరిమితి తగ్గించాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఓటింగ్ వయసును 18 ఏళ్లకు తగ్గించిన క్రమంలో పోటీ చేసే వయసును కూడా తగ్గించే అవకాశాన్ని పరిశీలించాల్సి ఉందని అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ఎన్‌సీఈఆర్‌టీలో విద్యార్థులు నిర్వహించిన అండర్-18 మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.ఎన్నికల్లో శాసనసభకు పోటీ చేయాలంటే 25 ఏళ్లు నిండాలనే నిబంధన ఉంది. ఓటు హక్కు పొందేందుకు వయోపరిమితి 21 సంవత్సరాల నుంచి 18ఏళ్లకు తగ్గించారు. కానీ, ఎన్నికల్లో శాసనసభకు పోటీ చేయడానికి 25 ఏళ్ల వయసు ఉండాలనే నిబంధనను మాత్రం సవరించలేదు. ఈ నిబంధనను కూడా సవరించుకుని .. 21 ఏళ్లు నిండిన వారు శాసనసభకు పోటీ చేసే అవకాశం కల్పిస్తూ చట్ట సవరణ చేయాలి. తద్వారా యువత చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించేందుకు అవకాశం ఉంటుంది. 21 ఏళ్లు నిండిన వారు ఐఏఎస్, ఐపీఎస్‌లుగా పనిచేస్తున్నప్పుడు... 21 ఏళ్లు నిండిన వారు శాసనసభ్యులుగా కూడా రాణిస్తారని బలంగా నమ్ముతున్నా. మాక్ అసెంబ్లీ తీర్మానాల్లో ఈ అంశాన్ని కూడా చేర్చి రాష్ట్రపతి, ప్రధానమంత్రికి పంపించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేస్తున్నా' అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందులోభాగంగా మాట్లాడుతూ ఇలాంటి సమావేశాలు సమాజానికి చాలా అవసరం అని అన్నారు. అలాగే శాసన సభలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలు, సమాధానాలు... ఇతర అంశాలను విద్యార్థులు గమనించాలని సూచించారు. విపక్షాలు ప్రశ్నించడం, ప్రభుత్వాన్ని నిలదీయడం వారి బాధ్యతని గుర్తు చేశారు.లీడర్ ఆఫ్ ది హౌస్, లీడర్ ఆఫ్ ది అపొజిషన్

..మిగతా 2లో

## మరోసారి విచారణకు రేవంత్‌రెడ్డి గైర్హాజరు

**వచ్చే నెల 16కు వాయిదా**

హైదరాబాద్, నవంబర్ 14 (ప్రభాత ఉదయం): ఓటుకు నోటు కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మరోసారి విచారణకు గైర్హాజరయ్యారు. దీంతో వచ్చే నెల 16ను కేసు విచారణ వాయిదా పడిరది. గురువారం విచారణ చేపట్టిన నాంపల్లి కోర్టు తదుపరి విచారణను వాయిదా వేసింది. విచారణకు సండ్ర వెంకట వీరయ్య, ఉదయ్ సింహా, మత్తయ్య, సెబాస్టియన్ హాజరు కాగా, సీఎం రేవంత్ రెడ్డి, వేం కృష్ణ కీర్తన్ గైర్హాజరయ్యారు. కాగా, గత నెల 16న జడ్జి లీవ్‌లో ఉండటంతో కోర్టు కేసును నేటికి వాయిదా వేసిన విషయం తెలిసిందే. 2015 మే 31న ఓటుకు నోటు కేసులో అప్పటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి మరో ఎమ్మెల్యే స్టిఫెన్‌సన్‌కు నోట్ల కట్టలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయినట్టు అభియోగాలున్నాయి. దీనిపై ఏసీబీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. రేవంత్‌రెడ్డితోపాటు సెబాస్టియన్, ఉదయ్‌సింహ, సండ్ర వెంకటవీరయ్యతోపాటు రూ.50 లక్షలు సమకూర్చారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వేం కృష్ణకీర్తన్ తదితరులపై కేసు నమోదు చేసింది. ఈ కేసు విచారణ కొనసాగుతుండగానే ఓటుకు నోటు కేసులో మనీ లాండరింగ్ జరిగినట్టు గుర్తించిన ఎన్ ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టరేట్ (ఈడీ) కూడా నాంపల్లిలోని ఈడీ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. అయితే, ఈడీ కోర్టు విచారణకు నిందితులు కొంతకాలంగా హాజరు కావడం లేదు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో మిగతా నిందితులు సైతం కోర్టుకు హాజరుకాకుండా, గైర్హాజరీ పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. దీనిని న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది.



## అధికారం కోల్పోవడంతో రెచ్చగొట్టే యత్నాలు

**ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో బీఆర్ఎస్ నేతలు**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శలు**

హైదరాబాద్, నవంబర్ 14 (ప్రభాత ఉదయం): అధికారం కోల్పోయిన భారాస నేతలు ప్రజలను రెచ్చగొడుతున్నారని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మండిపడ్డారు. లగచర్ల ఘటనతో వారి కుట్రలు బట్టబయలు అయ్యాయని అన్నారు. అధికారం లేకపోవడంతో తట్టుకోలేక పోతున్నారని మండిపడ్డారు. ఉన్న ప్రభుత్వాన్ని కూల్చడం పైనే ఆ పార్టీ దృష్టి పెట్టిందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యం ఏంటో కేటీఆర్ చెప్పాలని భట్టి ప్రశ్నించారు. హైదరాబాద్‌లో విలేకరులతో భట్టి మాట్లాడారు. 'నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడమే ప్రభుత్వ వైఫల్యమా అని నిలదీసారు. రైతు రుణమాఫీ చేయడం వైఫల్యమా అని నిలదీసారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెట్టడం ప్రభుత్వ వైఫల్యమా? ఫార్మా క్లస్టర్స్ విస్తరణను వ్యతిరేకించడం బుద్ధి తక్కువ పని అన్నారు. కక్షపూరిత రాజకీయాలకు మేం వ్యతిరేకం

..మిగతా 2లో

## రైతుల ముసుగులో గులాబీ గుండాల అరాచకం

**దాడులతో అరచాకం సృష్టిస్తే కఠినంగా అణచివేస్తాం**

**లగచర్లలో దాడిని ఉపేక్షించేది లేదు**

**రైతులకు నష్టం చేసే ఉద్దేశ్యం లేదు**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరిక**



హైదరాబాద్, నవంబర్ 14 (ప్రభాత ఉదయం): రైతుల ముసుగులో కొంతమంది గులాబీ గూండాలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శలు చేశారు. కుట్రపూరితంగా అధికారులను రైతులకు దూరం చేసే ప్రయత్నం కొంతమంది చేస్తున్నారని మండిపడ్డారు. గులాబీ గూండాల కుట్రలను రైతాంగం అర్ధం చేసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజలను కాపాడుకున్నట్లే, అధికారులను కాపాడుకోలేకపోతే పని చేయడానికి ఏ అధికారి ముందుకు వస్తారని ప్రశ్నించారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా ఇదే పద్ధతి పాటించారా అని నిలదీశారు. రైతులను నష్టపెట్టాలన్నది తమ ప్రభుత్వ ఉద్దేశం కాదని మంత్రి పొంగులేటి అన్నారు. వారి సమస్యలను వినడానికి, పరిష్కరించడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని తెలిపారు. రైతుల ముసుగులో అధికారులను చంపే ప్రయత్నం చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. లగచర్ల సంఘటను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందని అన్నారు. ఈ రోజు అధికారులపై దాడి జరిగినట్లుగానే ..రేపు రాజకీయ నాయకులు, ప్రజలపై దాడి జరిగితే ప్రభుత్వం ఉపేక్షించదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. వికారాబాద్ జిల్లాకు ఫస్ట్ మేజిస్ట్రేట్‌గా ఉన్న కలెక్టర్‌పైనే హత్యాయత్నం చేయడానికి కుట్ర పన్నారని

..మిగతా 2లో

## తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్



**ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న రెండు పార్టీలు**

**బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రచారం దుర్మార్గం**

**ప్రధానికి స్వాగతం పలకని వారు మాకు పాఠాలు చెబుతారా**

**మీడియా సమావేశంలో మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

న్యూఢిల్లీ, నవంబర్ 14 (ప్రభాత ఉదయం): తెలంగాణ అభివృద్ధికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా కేసీఆర్, కేటీఆర్ తదితరులపై మండిపడ్డారు. గతంలో అధికారంలో ఉండగా ప్రధాన మంత్రి రాష్ట్రానికి వస్తే స్వాగతం పలకలేని మొఖాలు ఇవాళ మేమేం చేయాలో చెప్తయా.. అని కిషన్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్ సర్టిఫికేట్ మాకు అక్కర్లేదని అన్నారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లిస్తోందని విమర్శించారు. అందుకే బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రచారం చేస్తోందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని... గవర్నర్ ఏ నిర్ణయం తీసుకోవాలన్నా లీగల్ ఒపీనియన్ తీసుకోవాల్సి ఉంటుందని ఈ క్రమంలో కొంత జాప్యం జరిగితే తొందరపాటుగా వ్యాఖ్యలు చేయడం సరికాదని, అంతమాత్రాన బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే చెప్పడం అవివేకమని కిషన్ రెడ్డి అన్నారు. అవినీతి ఎక్కడ జరిగినా విచారణ జరపాలన్నది తమ డిమాండ్ అని అన్నారు. కాళేశ్వరం విరీద సీబీఐ విచారణకు డిమాండ్ చేశామని, సీఎం రేవంత్ రెడ్డి విచారణ కోరారా.. అని ప్రశ్నించారు. గవర్నర్ నిర్ణయం తీసుకోవాలంటే లీగల్ ఒపీనియన్ అనేది ఉంటుందని చెప్పారు. అమృత్ టెండర్లపై జరిగిన అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులోనూ తామే కోర్టుకు వెళ్లామని గుర్తు చేశారు. ప్రజలతో తప్ప ఏ పార్టీతో బీజేపీ

..మిగతా 2లో

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో బాలల దినోత్సవం

బుద్వేల్, నవంబరు14(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో గురువారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చిన్నారులు వివిధ వేషదారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. దేశభక్తులు, డాక్టర్లు, ఇంజనీర్లు, స్వాతంత్ర్య సమరయోధులు ఇలా పలువురు వేషదారణలతో పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. రాజేంద్రనగర్ స్ప్రింగ్ ఫీల్డ్ హై స్కూల్లో ప్రిన్సిపాల్ పి.జగన్మోహన్‌రెడ్డి, పి.అనితారెడ్డిల ఆద్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. డాక్టర్లుగా, న్యాయవాదులుగా, స్వాతంత్ర్య సమరయోధులుగా చిన్నారులు వేసిన వేషదారణలను పలువురుని ఆకట్టుకున్నాయి.

**నేటి బాలలే రేపటి పౌరులు అని చెప్పిన పండిట్ జవహర్లాల్ నెహ్రూ :**

భారత తొలి ప్రదాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ నేటి బాలలే రేపటి పౌరులు అని చాటి చె ప్పారని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎ.సదాలక్ష్మి గుర్తు చేశారు. అందుకే ఆయన పుట్టిన రోజైన నవంబరు 14ను బాలం దినోత్సవంగా ప్రకటించారని తెలిపారు. ఉడంగడ్డ అం గన్వాడీ కేంద్రంలో గురువారం సదాలక్ష్మి ఆద్వర్యంలో చాచా నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు చేసి నివాళు లర్పించారు. పండిట్ జవహర్లాల్ నెహ్రూ. సేవలను గుర్తు చేసుకున్నారు.



డాక్టర్ వేషధారణలో అన్న ఎ.మన్ దీప్‌తో స్ప్రింగ్ ఫీల్డ్ హై స్కూల్ ప్రిన్సిపాల్ పి. జగన్మోహన్ రెడ్డి, పి. అనితా రెడ్డి లు



ఉడం గడ్డ అంగన్ వాడీ కేంద్రంలో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎ.సదాలక్ష్మి



డాక్టర్ వేషధారణలో మని దీప్

# నూతన ప్రార్థన మందిరం ప్రారంభం



బైబిల్ సందేశాలను అందజేస్తున్న రెవరెండ్ కరుణాకర్



సాక్ష్యం చెప్తున్న రెవరెండ్ జాన్ బైరోస్



ప్రార్థన లకు అధ్యక్షత వహించి నడిపిస్తున్న రెవరెండ్ జే పి పాల్



శుభాలు తెలుపుతున్న బ్రదర్ పాల జోబు



నూతన మందిరం ప్రారంభంఘనంగా ముక్తి మార్గం 13వ వార్షికోత్సవం

బుద్వేల్, నవంబరు 14(ప్రభాత ఉదయం) : ఏసుప్రభు సన్నిధి తోడుగా ఉంటే ఆశీర్వాదాలు పొందుకుంటారని సూర్యాపేట టౌన్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ రెవరెండ్ కరుణాకర్ అన్నారు. రాజేంద్రనగర్ మాణిక్యమ్మ కాలనీ లో రెవరెండ్ జాన్ బైరోస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముక్తి మార్గం మినిస్ట్రీస్ 13వ వార్షికోత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ వార్షికోత్సవాలలో సూర్యాపేటకు చెందిన టౌ న్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కరుణాకర్ బైబిల్ సందేశాలను అందజేశారు. యధార్థవంతులకు ఆయన తోడుగా ఉంటాడని, సుబుద్ధి కలిగి ప్రవర్తించే వారికి ఆయన ఆశీర్వాదాలు ఉంటాయని, ప్రార్థించే వారిగా ఉండాలని ఆయన సూచించారు. అందుకు నిర్గమకాండము 33 : 14వ వచనం, సామెతలు 3: 32 వచనం, 1వ సమూయేలు 18 :14వ వచనం, 1వ దినవృత్తాంతములు 4: 10వ వచనంలో వ్రాయబడి ఉందని గుర్తు చేశారు. అలా ఉ న్నవాళ్లకి దేవుడు తోడుగా ఉండి శత్రువుల మీద జయము అనుగ్రహిస్తాడున్నారు. దేవుడు తోడుగా ఉన్నప్పుడు స్థిర పరచబడుతారని గుర్తు చేశారు. యెహెూవా తోడు ఉంటే జయము చేకూరుతుందని సూచించారు. ఇవన్నీ బైబిల్ గ్రంధంలో 1వ సమూయేలు 17 :37 , 1వ రాజులు 11:38, 2వ రాజులు 18 : 7 లో చూడవచ్చని తెలిపారు.

**దేవుడు ఎంతగానో దీవించాడు : రెవరెండ్ జాన్ బైరోస్ :**


1981 లో యేసయ్యను నమ్ముకున్నానని ఆనాటి నుంచి నేటి వరకు దేవుడు ఎంతో దీవించాడని ముక్తి మార్గం మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ జాన్ బైరోస్ అన్నారు. 13 సంవత్సరాలుగా దేవుని సేవ చేస్తున్నానని, సేవలో దేవుడు బలపరిచి నడిపిస్తున్నారన్నారు. ఈ ప్రార్థనలను అత్తాపూర్ కు చెందిన రాజేంద్ర నగర్ పాస్టర్స్ ఫెలోషిప్ కోశాధికారి రెవరెండ్ జేపీ పాల్ అధ్యక్షత వహించి నడిపించారు. అంతకుముందు ఆయన పాటలు పాడి దేవుని మహిమ పరచారు. బుద్వేల్ కు చెందిన పాస్టర్ ప్రణీత్ బాబు స్తుతి ఆరాధనలో నడిపించారు

**గ్రీటింగ్స్ చెప్పి దేవుని మహిమ పరచారు:**

రాజేంద్రనగర్ కు చెందిన బ్రదర్ డేనియల్ భీమయ్య, బుద్వేల్ కు చెందిన బ్రదర్ నరసింహ, కోఠి కి చెందిన బ్రదర్ పి జోబ్ శుభములు తెలియజేశారు. ప్రార్థన లలో పాస్టర్ జే పాల్ దేవరాజ్, పాస్టర్ దానియేలు, పాల్గొన్నారు. నల్గొండకు చెందిన రెవరెండ్ ఏలీయా ప్రారంభ ప్రార్థన, ముగింపు ప్రార్థన చేశారు. వార్తలలో సిస్టర్ మేరీ జాన్ బైరోస్, సిస్టర్ జాయ్ సీ తో పాటు బంధువులు, చర్చి సభ్యులు పాల్గొన్నారు.

**ప్రార్థన మందిరం ప్రారంభం :**

రెవరెండ్ జాన్ బైరోస్, సిస్టర్ మేరీ ల ఆధ్వర్యలో నిర్మించిన ప్రార్థన మందిరం ను ఈ సందర్భంగా రెవరెండ్ కరుణాకర్ ప్రార్థన చేసి ప్రారంభించారు



రాజేంద్రనగర్ గ్రంథాలయంలో చాచా నెహ్రూ జయంతి వేడుకల్లో పాల్గొన్న సిబ్బంది

## మొదటి ప్రధాని చాచా నెహ్రూ దేశానికి చేసిన సేవలు మరువలేనివి

### రాజేంద్ర నగర్ గ్రంథాలయంలో నెహ్రూ జయంతి

రాజేంద్రనగర్, నవంబరు 14(ప్రభాత ఉదయం) భారత మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతిని రాజేంద్రనగర్ లో ఘనంగా నిర్వహించారు. గురువారం చిన్నపిల్లల ప్రేమికుడు చాచా నెహ్రు జయంతి సందర్భంగా రాజేంద్ర నగర్ గ్రంథాలయంలో చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ పాఠకులు, వక్తలు, దేశానికి నెహ్రూ చేసిన సేవలు కొనియాడారు. నెహ్రు దేశానికి చేసిన సేవలు గర్వకారణమన్నారు. ప్రజాస్వామ్య విలువలు, దేశాభివృద్ధికి ఎంతగానే సేవాలను అందించారని అన్నారు.ఈ కార్యక్రమంతో రక్షణశాఖ విశ్రాంతి అధికారి బి.వి.రావు,ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు నరసింహులు, తేజస్విని, గ్యాస్ డైరెక్టర్ పి.రమేష్, ఆషా వర్కర్ మీన, గ్రంథాలయ అధికారి పి.శ్రీనివాసులు, పాఠకులు పాల్గొన్నారు.

## లగచర్ల ఘటనలో సంచలన విషయాలు

### దాడి కారుకుడు సురేశ్‌కు భూమే లేదు
### ప్రభుత్వానికి కలెక్టర్ నివేదించినట్లు సమాచారం
### తాము దాడిలో పాల్గొనలేదంటున్న గ్రామస్థులు

హైదరారాబాద్, నవంబర్ 14(ప్రభాత ఉదయం) లగచర్ల ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఏ1గా ఉన్న బీఆర్ఎస్ నేత సురేష్‌కు అసలు భూమి లేదని వికారాబాద్ కలెక్టర్ తేల్చారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వానికి కలెక్టర్ ఇచ్చిన నివేదికలో కీలక అంశాలు ఉన్నట్లు తెలుస్తోంది. సురేష్, అతని సోదరుడు మహేష్‌కు ఎలాంటి భూమి లేదని నివేదిక పేర్కొన్నట్లు సమాచారం. అదుపులోకి తీసుకున్న 42 మంది నిందితుల్లో 19 మందికి భూమి లేదని కలెక్టర్ గుర్తించి, తెలియచేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ దాడి ఘటనలో ఇప్పటికే బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సహా 16మందిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇదిలావుంటే తెలంగాణలో వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటన సంచలనం సృష్టిస్తోంది. ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర రెవెన్యూ సిబ్బందితో గ్రామస్తులు తిరగబడి దాడి చేయడం తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటన వెనక రాజకీయ కుట్ర ఉందని అనుమానిస్తోన్న ప్రభుత్వం లగచర్ల ఘటనను సీరియస్గా తీసుకుని సమగ్ర దర్యాప్తుకు ఆదేశించింది. లగచర్ల ఘటనలో ఇప్పటికే బీఆర్ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించగా.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేరు కూడా ఈ ఘటనలో తెరపైకి వచ్చింది. ఈ పరిమాణాల నేపథ్యంలో లగచర్ల గ్రామంలో రాష్ట్రంలో ఒక్కసారిగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో లగచర్ల గ్రామస్తులు విడియా ముందుకు వచ్చారు.



### జాతీయ క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు అందజేత

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 14(ప్రభాత ఉదయం)జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన పాతపాలెం జెడ్పీహెచ్ ఎస్ విద్యార్థులు కే.తరుణ్, రాఘవేంద్రలకు నెట్ సర్ఫ్ బయో కంపెని ప్రతినిధి శేష శయనా రెడ్డి కూతురు మనీషా రెడ్డి గురువారం ఆర్థిక సహాయం అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు.బీహార్ లోని బుద్ధగయలో జరుగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు వెళుతున్న వీరికి రవాణా ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన మనిషారెడ్డికి పాఠశాల హెచ్ఎం చంద్రసేన రెడ్డి, పిడి మోహన్ మురళి ఉపాధ్యాయులు తదితరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.




### రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 14(ప్రభాత ఉదయం)డిసెంబర్ నెలలో మంచీర్యాలలో జరగబోయే 10వ తెలంగాణ స్టేట్ జునియర్ ,అండర్-08, 10, 12 సంవత్సరాల బాలబాలికల అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్స్-2024 మీట్ ల కొరకై గురువారం గద్వాల ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహించారు.నందిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పవిత్ర, రేవతి, వెన్నెల అశ్వినిలు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. కుచినెర్ల పాఠశాల విద్యార్థి భరత్ కుమార్ 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు.



పాండురంగానగర్‌లో రూ.22 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ మోంద్ర సంగీత గౌరీ శంకర్

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

బుద్వేల్, నవంబరు14(ప్రభాత ఉదయం): అత్తాపూర్ డివిజన్ పాండురంగానగర్ లో భానోదయ హై స్కూల్ సమీపంలో సీసీ రోడ్డు పనులకు గురువారం స్థానిక కార్పొరేటర్ మోం ద్ర సంగీత గౌరీశంకర్ భూమి పూజ చేశారు. రూ.22లక్షలతో ఈ రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు రాక పనులు కొంత ఆలస్యం అవుతున్నాయని గుర్తు చేశారు. అయినా అత్తాపూర్ డివిజన్ పరిధిలోని బస్తీలు, కాలనీలలో దశల వారిగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఆమె వెల్లడించారు. బస్తీలలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. పాండురంగానగర్ లో సీసీ రోడ్డు పనులు చేపట్టడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మోంద్ర కొమురయ్య, వివిధ పార్టీల నాయకులు వనం శ్రీరాంరెడ్డి లజన్ సింగ్, ముఖేశ్ బిరాదర్, విజయ్ రావత్, వర్క్ ఇన్స్పెక్టర్ ఎ.రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం

బుద్వేల్, నవంబరు14(ప్రభాత ఉదయం): ఈ నెల 15న సాయంత్రం 4 గంటలకు డయల్ య వర్ డీఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డిపో సూపరింటెండెంట్ ట్రాఫిక్ సుశీల ఓ ప్రకటన లో తెలిపారు. రాజేంద్రనగర్ సర్కిల్ తో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలు తమ ప్రాంతాలకు సంబంధించి ఏమైన ఆర్టీసీ బస్సు రాకపోకల సమస్యలు ఉంటే 7382818603 నెంబర్కు సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల లోపు ఫోన్ చేసి తెలుపవచ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



మధుసూదన్ రెడ్డి నూతన గృహప్రవేశం లో కుటుంబ సభ్యులు

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న సీనియర్ నాయకులు మూలమల్ల భీమిరెడ్డి

కొత్తకోట, నవంబర్ 14(ప్రభాత ఉదయం) హైదరాబాద్ లో హోల్ మార్క్ విల్లాస్ లో నాగరాల గ్రామానికి చెందిన ప్రమీల దేవి దర్మ రెడ్డి ల కుమారుడు మధుసూదన్ రెడ్డి నూతన గృహప్రవేశం జరిగింది. ఈ గృహప్రవేశ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు వంగూరు లత రామేశ్వర్ రెడ్డి , డాక్టర్ శిశిర రెడ్డి కి సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి , మూలమల్ల పల్లవి చక్ర గిరి వర్ధన్ రెడ్డి , మర్యాద కృష్ణవేణి రత్నారెడ్డి , చల్ల సుభాషిని జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయ వారోత్సవాలను పాల్గొన్న చైర్మన్ నీలి శ్రీనివాసులు

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు
### గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

గద్వాల టౌన్, నవంబర్ 14(ప్రభాత ఉదయం)జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ శాఖ కార్యాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. శాఖ గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీల్లి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సరస్వతి చిత్రపటానికి పూల మాల వేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ నీల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ... గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వాటిని విద్యార్థులు ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. గ్రంథాలయాలను ఉపయోగించుకుని విజ్ఞానవంతులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ రామాంజనేయులు, శ్రీకాంత్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం నుండి గట్టెక్కిన జింక

### వైద్య సేవలను అందించిన పశు సంవర్ధక శాఖ అధికారులు

గద్వాల, నవంబర్ 14 (ప్రభాత ఉ దయం) ప్రమాదానికి గురి అయిన జింకకు గద్వాల ప్రాంతీయ పశు వైద్యశాలలో చికిత్స నిర్వహించినట్లు పశు వైద్యాధికారి ఎస్.పి రంజిత్ కుమార్ తెలిపారు. ఐజ మండలం వద్ద ఒక జింక ప్రమాదానికి గురైందని వెంటనే ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు వైద్యం కొరకు దానిని ప్రాంతీయ వైద్యశాల గద్వాలకు సీరియస్ కండిషన్ లో జింకను తీసుకువచ్చారని, జింక పరిస్థితి విషమంగా ఉందని గ్రహించిన డాక్టర్ రంజిత్ దానికి మెరుగైన వైద్యం చేశానని అది కోలుకున్న తర్వాత ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు అప్పజెప్పినట్లు రంజిత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ తేజస్విని తో పాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదానికి గురైన జింకకు చికిత్స చేస్తున్న పశు వైద్య లు

# విద్య సహకార అన్వేషణకు సీఎంఆర్ విద్యాసంస్థల అధినేత మల్లారెడ్డి ఆస్ట్రేలియ పర్యటన

హైదరాబాద్, నవంబర్ 14(ప్రభాత ఉదయం) సిఎంఆర్ విద్యాసంస్థల అధినేత మల్లారెడ్డి ఆస్ట్రేలియాలో విద్యా సహకార అవకాశాలను అన్వేషించడానికి ఆస్ట్రేలియా మంత్రులతో సమావేశమయ్యారు మెల్బోర్న్( ఆస్ట్రేలియా ) ఎమ్మెల్యే, మాజీ మంత్రి, ఎంపీ, మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ మల్లా రెడ్డి, ప్రతినిధి బృందం సభ్యుడు , ఎక్సెల్ గ్లోబల్ సర్వీసెస్ ఇండియా డైరెక్టర్ రామ్ కట్టెలతో కలిసి ఆస్ట్రేలియా పార్లమెంట్‌ను సందర్శించారు. ఎక్సెల్ గ్లోబల్ సర్వీసెస్ గ్లోబల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ కొమరగిరి ఆహ్వానం మేరకు జరిగిన ఈ సమావేశానికి ఆస్ట్రేలియన్ మంత్రులు నటాలీ హచిన్స్ , ఎర్డోగాన్, ఎంపీలు కాథ్లీన్ మాథ్యూస్-వార్డ్, హేంగ్ తక్ , కిమ్ ఓ కీఫ్ హాజరవుతున్నారు. ఆరోగ్య సంరక్షణ, నిర్మాణం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, వ్యవసాయం , దంత సేవలతో సహా ఆస్ట్రేలియాలోని కీలక రంగాలలో నైపుణ్యం కొరతను తీర్చడంలో సహాయపడే విద్యా భాగస్వామ్యాలను అన్వేషించడం ఈ చర్చల లక్ష్యం. మల్లా రెడ్డి , ఆస్ట్రేలియన్ మంత్రులు భారతదేశంలో విద్య , శిక్షణలో అగ్రగామిగా ఉన్న మల్లా రెడ్డి గ్రూప్ ఆస్ట్రేలియా శ్రామిక శక్తి అవసరాలను తీర్చడానికి ఎలా దోహదపడుతుందనే దానిపై ఉత్పాదక మార్పిడిలో నిమగ్నమై ఉన్నారు. అదనంగా,



తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు విస్తరించిన వీసా కేటాయింపులకు ప్రభుత్వ మద్దతును పెంచడం ప్రాముఖ్యతను మల్లా రెడ్డి హైలైట్ చేశారు, ఈ తెలుగు విద్యార్థులు భారతదేశంలోని ప్రతిభావంతులకు ప్రాతినిధ్యం వహిస్తున్నారని, ఆస్ట్రేలియాలో నాణ్యమైన విద్యను పొందడం ద్వారా గొప్పగా ప్రయోజనం పొందవచ్చని ఉద్ఘాటించారు.

**చర్చ యొక్క ముఖ్య ప్రాంతాలు**

1. నైపుణ్యం కొరతను పరిష్కరించడం: ఆరోగ్య సంరక్షణ, నిర్మాణంలో ఆస్ట్రేలియా తీవ్రమైన కొరతను ఎదుర్కొంటున్నందున, మల్లా రెడ్డి గ్రూప్ యొక్క లక్ష్య శిక్షణ కార్యక్రమాలు ఈ రంగాల అవసరాలతో నేరుగా విద్యను సమలేఖనం చేయడం ద్వారా సమర్థవంతమైన పరిష్కారాన్ని అందించగలవు.

2. ఆస్ట్రేలియాలో మల్లా రెడ్డి సంస్థల ఏర్పాటు: ఇంజినీరింగ్, ఐటీ, నర్సింగ్, అగ్రికల్చర్, డెంటల్ స్టడీస్, నిర్మాణం వంటి అధిక డిమాండ్ ఉన్న రంగాలపై దృష్టి సారించి ఆస్ట్రేలియాలో మల్లా రెడ్డి సంస్థలను స్థాపించాలనే ప్రతిపాదన చర్చల్లో ఉంది. ఈ చొరవ స్థానిక విద్యార్థులకు పరిశ్రమ-సమలేఖన నైపుణ్యాలను పొందేందుకు మార్గాలను అందిస్తుంది, ఆస్ట్రేలియా శ్రామిక శక్తి అంతరాలను తగ్గించడంలో సహాయపడుతుంది.

3. ఆస్ట్రేలియన్ విద్యార్థులకు మద్దతు ఇవ్వడం: మల్లా రెడ్డి గ్రూప్ తన అధిక-నాణ్యత విద్యా కార్యక్రమాలను ఆస్ట్రేలియన్ విద్యార్థులకు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది, స్థానిక లేబర్ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా శిక్షణపై దృష్టి సారించింది, ఇది దేశంలో నైపుణ్యం , స్థితిస్థాపకత కలిగిన శ్రామికశక్తిని నిర్మించడానికి చాలా ముఖ్యమైనది.

4. తెలుగు విద్యార్థుల కోసం మెరుగైన వీసా కేటాయింపులు: విలువైన టాలెంట్ పూల్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ , ఆంధ్రప్రదేశ్‌ల విద్యార్థులకు విస్తరించిన వీసా కేటాయింపుల వల్ల కలిగే ప్రయోజనాలను మల్లా రెడ్డి నొక్కి చెప్పారు. మల్లా రెడ్డి గ్రూప్ ఆస్ట్రేలియాలో ఈ విద్యార్థులకు విద్యావకాశాలను కల్పించడానికి కట్టుబడి ఉంది, ఇక్కడ వారి నైపుణ్యాలు దేశ ఆర్థిక వృద్ధికి తోడ్పడతాయి.


## వక్ఫ్ బోర్డు అధికారుల నిర్లక్ష్యమే కబ్జాలకు కారణం

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, నవంబర్ 14(ప్రభాత ఉదయం)వక్ఫ్ బోర్డు అధికారుల నిర్లక్ష్యమే కబ్జాలకు కారణమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... 52( %ూ%) వక్ఫ్ చట్టం క్రింద కబ్జాదారుల ఎందుకు కేసులు నమోదు కాలేదని తీవ్రంగా విమర్శించారు. వక్ఫ్ సీ.ఈ. ఓ. ఆడిటింగ్ ఇన్స్పెక్టర్, ముత్తవల్లికి తెలియకుండానే కబ్జాలు జరిగాయా? అని ఆయన ప్రశ్నించారు.ఇటీవల వక్ఫ్ బోర్డు సి. ఈ. ఓ. తమ సర్వే నెంబర్లలో ఉన్న భూములకు రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని ప్రకటించడంతో మల్కాజిగిరి సర్కిల్ ప్రాంతంలో దాదాపు 70 కాలనీలు,బస్తీలకు చెందిన పేద ప్రజలు దిక్కుతోచని స్థితిలో పడిపోయారని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆరోపించారు.సీ.ఈ. ఓ రిజిస్ట్రేషన్ల నిలిపివేత కోరుతూ వక్ఫ్ బోర్డు భూములున్న సర్వే నెంబర్లను విడుదల చేస్తూ సదరు సర్వే నెంబర్లలో రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని కోరారు.50, 100 గజాలలో ఇండ్లు నిర్మించుకున్న పేదవారిని ఇబ్బంది పెడుతున్న వక్ఫ్ బోర్డు అధికారులు మరి ఎకరాల కొద్ది కబ్జాలు చేసిన బడాబాబుల మీద ఎందుకు చట్ట ప్రకారం కేసులు పెట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.గెజిట్ నెంబర్ 6(%ూ%) తేదీ 9/02/1989. వక్ఫ్ బోర్డ్ భూమి లిస్ట్ లోని తమ భూమి అని చెప్తున్నా మల్కాజిగిరి సర్కిల్ లోని సర్వే నెంబర్ 398,399లో దాదాపు 20 ఎకరాల ఖాళీగా ఉన్న భూమి రిజిస్ట్రేషన్ చట్టం సెక్షన్ 22%ూ% నిషేధిత జాబితాలో ఉన్న ఆ ఖాళీ భూమిని తమది అంటూ ఇతరులు పోలీస్ ల సహకారంతో కబ్జాలో వున్నారు. ఈ భూమిని కాపాడాల్సిన వక్ఫ్ బోర్డ్ సీఈవో, స్పెక్టర్ ఆఫ్ ఆడిటర్, ముతావలి వక్ఫ్ బోర్డ్ చట్టం సెక్షన్ 52%ూ% కింద కేస్ లు నమోదు చేయడంలో విఫలం అయ్యారు. ఇప్పటికైనా ఆ భూమిని కాపాడాలని కబ్జా చేసిన వాళ్లపై వక్ఫ్ బోర్డ్ చట్టం సెక్షన్ 52%ూ% కింద పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేస్ లు నమోదు చేయాలని ఎమ్మెల్యే తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

## యాప్రాల్ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలి



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన యాప్రాల్ గౌడ సంఘం ప్రతినిధులు

మల్కాజిగిరి, నవంబర్ 14(ప్రభాత ఉదయం) యాప్రాల్‌లోని స్మశాన వాటిక ను అభివృద్ధి చేయాలని మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డిని గౌడ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. అందుకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం అధ్యక్షులు వెంకటస్వామి, నరసింహ, మురళి, రాజేష్, చందర్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రవి గౌడ్, రాము గౌడ్, రమేష్, సురేష్, బతిని శ్రీనివాస్ గౌడ్, బండి శివ గౌడ్, శోభ గౌడ్, విక్రమ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన చర్లపల్లి డివిజన్ టీచర్స్ కాలనీ నూతన కార్యవర్గం



ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డిని కలిసిన కాలనీవాసులు

ఉప్పల్, నవంబర్ 14(ప్రభాత ఉదయం)చర్లపల్లి డివిజన్ లోని టీచర్స్ కాలనీ నూతన కార్యవర్గం ప్రతినిధులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి తమ కాలనీ సమస్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ నేమూరి మహేష్ గౌడ్, అధ్యక్షులు తిరుమల కృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి బురుగు నరసింహ ,ఆర్గనైజర్ సెక్రెటరీ గోవర్ధన్ ,రామిడి రామిరెడ్డి, కొండల్ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ దర్శనం, మెంబర్ బాలకృష్ణ ,ఫౌండర్ విజయ్ కుమార్ ,శాశ్వత సలహాదారులు వేముల నరసింహ గౌడ్, లీగల్ అడ్వైజర్ జే నర్సింగ్ రావు, సలహాదారులు గాదె రాంభూపాల్ రెడ్డి ,చర్లపల్లి డివిజన్ బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆలేటి మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 14(ప్రభాత ఉదయం) ఎన్నికల సమయంలో మల్కాజ్గిరి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడమే తమ లక్ష్యమని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాల్ గూడా లో 17 లక్షల రూపాయల వ్యయంతో రూపొందించిన సిసి రోడ్డు నిర్మాణం పనులను ఆయన స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మల్కాజ్గిరి నియోజకవర్గ అభివృద్ధి పార్టీలకు ప్రాంతాలకు అతీతంగా చేసి చూపిస్తానన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల రాము యాదవ్, జిహెచ్ఎంసి ఏఈ దివ్య జ్యోతి ,మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



బాలల దినోత్సవం లో ప్రసంగిస్తున్న రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి , కార్యదర్శి పి శ్రీదేవి



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థునులు

## బాల కార్మిక వ్యవస్థను అరికట్టాలి: రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి పి శ్రీదేవి

శంషాబాద్, నవంబర్ 14(ప్రభాత ఉదయం) బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాల్సిన అవసరం ఉందని రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి , కార్యదర్శి పి శ్రీదేవి అన్నారు. గురువారం బాలల దినోత్సవం పురస్కరించుకొని శంషాబాద్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు కు రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి , కార్యదర్శి పి శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. బాల కార్మికులుగా పనిచేయకుండా ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 1098 కి ఫోన్ చేయవచ్చన్నారు. పోక్సో చట్టం పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.మొబైల్ కు దూరంగా ఉండాలని అలవాటు కాకూడదని రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి , కార్యదర్శి పి శ్రీదేవి తెలియజేశారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ ఉచిత న్యాయ సహాయం పొందడానికి టోల్ ఫ్రీ నెంబర్ స్టిక్కర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మణ్ నాయక్,మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ అర్షద్ అలీ,బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రామగల్ల వెంకటేష్,హెడ్మాస్టర్ సువర్ణ,మహర్షి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొనమొళ్ళ శ్రీనివాస్, డిఎల్ఎస్ఎ పిఎల్వీలు సంజీవ, బాలారెడ్డి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: కలెక్టర్ సంతోష్



చిన్నారులకు మెమొంటోలు అందజేస్తున్న కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 14(ప్రభాత ఉదయం)నేటి పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని బాల సదనంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ బాలల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవితో కలిసి జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం విశేషమని అన్నారు. అన్ని సామాజిక వర్గాల పిల్లలందరికీ సమాన విద్య అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు.పిల్లల అభ్యాసం, వారి సమగ్ర అభివృద్ధికి బాల సధాన్ మంచి గుణాత్మక విద్యతో పాటు,వివిధ కార్యక్రమాలు అందిస్తోందని తెలిపారు. పిల్లలకు పౌష్టికాహారం, వ్యక్తిగత శ్రద్ధ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంచుతూ,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. "ఇవాళ్టి పిల్లలు రేపటి పౌరులు" అని పేర్కొంటూ, పిల్లలు బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి మాట్లాడుతూ, పిల్లలు బాగా చదువుకొని జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ చిల్డ్రన్స్ హోమ్ మీకు భద్రతగా, సురక్షితంగా ఉంటుందని అన్నారు. మీరు ఎప్పుడూ ధైర్యంగా ఉండాలి, మీ అభివృద్ధికి మేము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని అన్నారు. పిల్లలు సంతోషంగా ఉండి, బాగా చదివి, జీవితంలో విజయవంతులు అవ్వాలని అన్నారు. బాల సదనాన్ని తరచుగా సందర్శిస్తూ ఉంటారని, ఇక్కడ పిల్లలందరికీ విద్యతో పాటు మంచి భోజనం పౌష్టిక ఆహారంతొ పాటు వ్యక్తిగత ప్రత్యేక శ్రద్ధలు అందించడం జరుగుతుందన్నారు. బాలసదనంలో ఉన్న పిల్లలందరూ అదృష్టవంతులని తెలిపారు. అనంతరం బాలల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా ఈనెల 8 నుండి 14 వ తేదీ వరకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన పిల్లలకు జిల్లా కలెక్టర్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మెమెంటోలు, స్కూల్ బ్యాగ్స్ అందజేశారు. పిల్లలందరితో కలిసి కేక్ కట్ చేసి ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమలో శిశు సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, సి. డబ్ల్యూ. సి. చైర్మన్ సహదేవులు, సభ్యురాలు శైలజ, కోఆర్డినేటర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



చాచా నెహ్రూ జయంతి సందర్భంగా చిన్నారులకు పలకలు, పెన్నులు పంపిణీ చేస్తున్న బెంగాలీ అసోసియేషన్ ప్రతినిధులు



చాచా నెహ్రూ జయంతి సందర్భంగా చిన్నారుల తో కలిసి కేక్ కట్ చేస్తున్న బెంగాలీ అసోసియేషన్ ప్రతినిధులు

## ఆశ్రిత హోంలో చాచా నెహ్రూ జయంతి వేడుకలు

### బెంగాలీ సమితి ఆధ్వర్యంలో చిన్నారులకు పెన్నులు, పలకలు పంపిణీ

చార్మినార్, నవంబర్ 14(ప్రభాత ఉదయం) భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను బెంగాలీ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం పాతబస్తీ దూద్ బౌలి లోని ఆశ్రిత హోంలో తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్ ఆధ్వర్యంలో బాలికలకు కే క్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్య క్రమం లో సమితి ప్రతినిధులు మనోరంజన్,చేలాలే మైతీతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రంగరాజన్



శంషాబాద్, నవంబర్ 14( ప్రభాత ఉదయం) మొయినాబాద్ మండల విశ్వకర్మ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల నరసింహ చారి. వడ్ల పద్మ దంపతుల కుమారుడు భరత్ కుమార్ చారి వివాహం శంషాబాద్ మండలం నర్కూడ గ్రామానికి చెందిన గురువారం ఘనంగా జరిగింది. శంషాబాద్ పట్టణంలో జరిగిన వివాహ వేడుకలకు పురాతన ప్రముఖ దేవాలయం భక్తుల కొంగు బంగారం చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ స్వామి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

## బాలలపై ప్రభుత్వాలు మరింత దృష్టి పెట్టాలి

### బాలల అభివృద్ధికి బాటలు వేయండి



కొత్తకోట, నవంబర్ 14(ప్రభాత ఉదయం) మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి, 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా కొత్తకోట పట్టణ శాఖ గ్రంథాలయంలో గురువారం బాల బాలికలతో కలిసి బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... జాతికి నిజమైన సంపద బాలలే కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ప్రభుత్వాలను కోరారు. నేటి బాలలే రేపటి పౌరుల కంటే నేటి బాలలే రేపటి మేధావులు కాగలరు కావున

బావి భారత పౌరులను విద్యావంతులుగా ప్రయోజకులుగా తీర్చి దిద్దవలసిన అవసరం సమాజంలో ఉన్న మన అందరిపై ఉంది నేటి పోటీ ప్రపంచంలో పిల్లలపై ఒత్తిడి, వేధింపులు, దౌర్జన్యాలు, నిర్లక్ష్యం, అక్రమ రవాణా, వెట్టి చాకిరి లాంటివి ఆందోళన కలిగిస్తున్నాయి. పల్లెలో ఉండే బాలలను చూస్తే బాదేస్తున్నది పల్లెలో పంట పొలాల్లో పత్తి ఏరడం కోసం విద్యార్థులు రెండు నెలలు బడికి పోవడం లేదు. ఇంత దయనీయ స్థితిలో చదువులు ఉన్నాయి ఈ పరిస్థితులు మార్చాలన్నదే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశయాలు ఉండాలని విద్యార్థులకు అవసరమైన చేయూతను అందించి నోరులేని పేద బక్క బడుగు బలహీనవర్గాల బాలలకు అందరికీ ఉచిత విద్య, వైద్య సౌకర్యాలు మెరుగుపరిచి పిల్లలను పేదరికం నుండి విముక్తి చేసి పౌష్టికాహారం లోపాన్ని అధిగమించడానికి మంచి నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలి. పిల్లలకు ప్రశ్నించే తత్వం పెంపొందే విద్యను అందించాలి. వారి హక్కుల పట్ల ప్రభుత్వం, పౌర సమాజం ప్రచారం చేస్తే అప్పుడే బాలుల సర్వతోముఖాభివృద్ధికి బాటలు పడతాయని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అటెండర్ తాజుద్దీన్, సంధ వెంకటేష్, కృష్ణంరాజు, టీచర్ రేవతి, ఎండి హైమద్, బాలరాజ్, అఖిమ్ తదితరులు పాల్గొన్నారు.



మీసేవ కేంద్రాల నిర్వాహకులతో ఈడీఎం శివకుమార్

## మీ-సేవ కేంద్రాలు అంకితభావంతో పనిచేయాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 14(ప్రభాత ఉదయం)జిల్లాలో మీ - సేవ కేంద్రాలు అంకితభావంతో పనిచేయాలని ఈడియం శివ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మీ సేవ నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో మీసేవ నిర్వాహకులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలన్నారు. మీ సేవలో కొత్త సర్వీసులు వాటి ప్రాధాన్యత పై ఆపరేటర్లకు పలు సూచనలు చేశారు. ప్రతి మీ సేవ కేంద్రంలో ఆధార్ యు సి ఎల్ ఏర్పాటు చేసేందుకు ఈ.ఎన్.డి. కి ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. అలాగే సదరం, ధరణి, బ్యాంకింగ్, నాన్ అగ్రికల్చర్ లాంటి అన్ని రకాల సేవలను ప్రజలకు అందించే విధంగా మీ సేవలో చేర్చే అంశాన్ని ఉన్నతాధికారులకు పంపానున్నట్లు తెలిపారు. మీసేవ కేంద్రాలు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా సేవలు అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని అందరూ మీసేవ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## మహిళలు విద్య, ఆర్థిక, రాజకీయ అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**పార్చర్ల గ్రామంలో మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం**

గద్వాల, నవంబర్ 14(ప్రభాత ఉదయం) అఖిలభారత మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం ధరూర్ మండల పరిధిలోని పార్చర్ల, కోతుల గిద్ద గ్రామాలలో మొబైల్ యాప్ ద్వారా మహిళలు సభ్యత్వం కార్యక్రమాని కాంగ్రెస్ నాయకులు. తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు జడ్పీ మాజీ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల్ నియోజకవర్గ ఇన్చార్జ్ సరిత ఆదేశానుసారం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కురువ శ్రీనివాసులు, ఆంజనేయులు నాయుడు ఆధ్వర్యంలో నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళలు విద్య, ఆర్థిక,రాజకీయ లక్ష్యంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంతో మహిళలను బలోపేతం చేయడంలో భాగంగా కృషి చేయడంలో ముందుకు సాగుతుందన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు పోతుందని దీంతో మహిళలకు ఇప్పటివరకు ఉన్నటువంటి ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకలు అమలు చేయడంలో విఫలమైందని,కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు గృహ జ్యోతి,మహాలక్ష్మి పథకాలు అమలు చేస్తూ మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కుర్వ శ్రీనివాసులు, శ్రీనివాస రావు,



కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదులో పాల్గొన్న నాయకులు

కర్రెప్ప,జంగిలప్ప,రంగస్వామి గౌడ్, కటంబాయి గోవింద్,పార్చర్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.